క్లుప్తంగా

చెరువు మరమ్మతు పనులకు భూమిపూజ

బెల్లంపల్లిరూరల్: బెల్లంపల్లి మండలం ఉమ్మడి ఆకెనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తుమ్మకుంట చెరువులో మిషన్ కాకతీయ పథకంలో భాగంగా రూ.6.70లక్షలతో చేపట్టే మరమ్మతు పనులను జెడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ గురువారం ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయానికి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. లింగాపూర్ సర్పంచ్ వెంకటేశం, ఎంపీటీసీ సుభాష్, ఇరిగేషన్ ఏ.ఈ రవీందర్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

భీమిని: గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ రాహుల్ అన్నారు. గురువారం కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్, వీరాపూర్ గ్రామపంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలు తనిఖీ చేశారు. ఎంపీడీవో రాధాకిషన్, ఎంపీవో సతీష్‌కుమార్, ఏపీఓ శ్రీనివాస్ ఉన్నారు.

నెన్నెల: మండల కేంద్రంలో గురువారం మండల ప్రత్యేకాధికారి, స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ శ్రీరాములు పారిశుధ్య పనులు పరిశీలించారు. పారిశుధ్యం, తాగునీరు, ముగురుకాల్వలు, తడి, పొడి చెత్త సేకరణ పనులపై సర్పంచ్ సుజాతను అడిగి తెలుసుకున్నారు. ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శి సాగర్ ఉన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

జన్నారం: గ్రామాల్లో పారిశుధ్య పనులపై దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి రమేశ్ అన్నారు. గురువారం జన్నారం మండలం పొనకల్ గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా పనులు పరిశీలించారు. ఎంపీడీవో అరుణరాణి, ఎంపీవో రమేశ్ ఉన్నారు.

విద్యార్థులకు జీఎం అభినందన



అభినందిస్తున్న జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్: పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులను శ్రీరాంపూర్ జీఎం బీ. సంజీవ రెడ్డి అభినందించారు. ఎస్ యామిని(9.2), టి.రోహిత్(9.0), రాము(9.0), ఎం.వంశీ(9.0) జీపీఏ సాధించారు. వీరిని జీఎం తన చాంబర్‌లో అభినందించారు. ఇంటర్‌లో కూడా అధిక మార్కులు సాధించాలన్నారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు అబ్దుల్‌ఖాదీర్, డీజీఎం అరవిందరావు అభినందించారు.

రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలి

బెల్లంపల్లి: బెల్లంపల్లిలో ఇళ్ల పట్టాల కోసం లబ్ధిదారులు ప్రభుత్వానికి త్వరగా రుసుము చెల్లించాలని మండల తహసీల్దార్ మధుసూదన్ తెలిపారు. ఇళ్ల పట్టాల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో నం.76ను జారీ చేసిందని తెలిపారు. ఆ జీవో ప్రకారంగా గడిచిన ఐదు రోజుల్లో 382మంది ఇళ్ల పట్టాల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. మరో 887మంది లబ్ధిదారులు ప్రభుత్వానికి రుసుము చెల్లించి రిజిస్ట్రేషన్ కోసం సిద్ధంగా ఉన్నారని వివరించారు. వీరికి మరో 10రోజుల్లో రిజిస్ట్రేషన్ చేయించడం జరుగుతుందన్నారు. మిగిలిన లబ్ధిదారులు ఏమాత్రం జాప్యం చేయకుండా వెంటనే రుసుము చెల్లించాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

మజ్జిగ పంపిణీ



మజ్జిగ అందిస్తున్న వైద్యులు

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శ్రీ శివసాయి గణేష్ సేవా సమితి, అనుసాయి దంత వైద్యశాల, ఫిజియోథెరఫీ ఆసుపత్రి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు పాటిబండ్ల శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ వేసవి కాలంలో వివిధ పనులపై పట్టణానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నిత్యం మూడు వేల రూపాయలతో మజ్జిగను తయారు చేయిస్తున్నట్లు చెప్పారు. ఇందులో వైద్యులు శ్రావణ్, అజయ్, పవిత్ర, పవన్, శేఖర్, శ్రీనివాస్ ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు.

కలగానే అగ్నిమాపక కేంద్రం



ఎస్‌బీఐలో కాలిపోయిన స్టేషనరీని పరిశీలిస్తున్న ఆర్‌ఎం సంజీవ్‌కుమార్



కాలిపోతున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు (ఫైల్)

- తరచుగా అగ్నిప్రమాదాలు
- కోట్ల ఆస్తులు బుగ్గిపాలు
- సమయానికి రాని ఫైరింజన్లు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

లక్సెట్టిపేట: మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కలగానే మిగులుతోంది. ఏటా లక్షల విలువ చేసే ఆస్తులు అగ్నిపాలవుతున్నప్పటికీ అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుపై అధికారులు పట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇలాంటి పరిస్థితితే ఉన్నప్పటికీ జిల్లాల ఏర్పాటు తరువాత కూడా అదే పరిస్థితి నెలకొంది. లక్సెట్టిపేట మండల పరిధిలో 18 గ్రామాలు ఉండగా, ఏ గ్రామం పరిధిలో అగ్నిప్రమాదం సంభవించినా మంచిర్యాల లేదా జన్నారం నుంచి ఫైరింజన్ రావాల్సిందే. ఫైరింజన్ రావడానికి సుమారుగా 30 నుంచి 40 నిమిషాలు అవుతుండడంతో అప్పటికే ఆస్తులు కాలిబూడిదవుతున్నాయి. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించి పట్టణంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని స్థానికులు పేర్కొంటున్నారు.

ఎస్‌బీఐలో అగ్నిప్రమాదం

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల ఎస్‌బీఐ (ఏడీబీ) బ్రాంచ్‌లో బుధవారం అర్ధరాత్రి మంటలు వ్యాపించాయి. బ్యాంకులో నుంచి సైరన్ రావడంతో పోలీసులు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో ఫైర్‌సిబ్బంది, బ్యాంకు సిబ్బంది పోలీసులు మంటలు ఆర్పివేశారు. గురువారం ఉదయం రీజనల్ మేనేజర్ సంజీవ్‌కుమార్ బ్యాంకులో కాలిపోయిన స్టేషనరీని పరిశీలించారు. ఈ ప్రమాదం షార్ట్‌సర్క్యూట్‌తో కాదని, గుర్తు తెలియని వ్యక్తులు బయట నుంచి సిగరేట్ లేదా బీడీ కాల్చి లోపల వేయడంతోనే ఈ ప్రమాదం చోటుచేసుకుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ఆస్తినష్టం వాటిల్లిలేదు. దీనిపై బ్యాంక్ అధికారులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పరిశీలించిన వారిలో డెస్క్ అధికారి సత్యశ్రీనివాస్, మేనేజర్ రాజు, శ్యాంబాబు ఉన్నారు.

అగ్నిమాపక కేంద్రం కోసం..

గతంలో నియోజకవర్గంగా ఉన్నప్పుడు లక్సెట్టిపేటకు అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు విఫలమయ్యారు. లక్సెట్టిపేట, దండేపల్లి మండల పరిధిలో అన్నీ గ్రామీణ ప్రాంతాలే. వ్యవసాయాధారిత గ్రామాలు, పాడి పంటలు, పూరి గుడిసెలు ఉండేవి. దీంతో పలుమార్లు అగ్నిప్రమాదాలు సంభవిస్తే వాహనాలు వచ్చేసరికి ఆస్తులు కాలిపోవడంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇటీవల మండల కేంద్రంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో అగ్నిప్రమాదం సంభవించడంతో వాహనం వచ్చే సరికి లక్షల రూపాయల ఆస్తి కాలిబూడిదైంది.

నాలుగు కేంద్రాలు మాత్రమే...

మంచిర్యాల జిల్లాలో నాలుగు ఫైర్‌స్టేషన్లు ఉండగా అవి మంచిర్యాల, జన్నారం, బెల్లంపల్లి, చెన్నూర్‌లో ఏర్పాటు చేశారు. మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్, జన్నారం, లక్సెట్టిపేట, దండేపల్లి, జన్నారం, మూడు మండలాలు జన్నారం ఫైర్‌స్టేషన్ పరిధిలోకి వస్తాయి. అగ్ని ప్రమాదం సంభవిస్తే ఎటువెళ్లినా సుమారు ఇరవై అయిదు కిలో మీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి. ఇంత దూరం నుంచి ఫైరింజన్ వచ్చే సరికి ఆస్తులు కాలిపోతున్నాయి.

ఇటీవల జరిగిన సంఘటనలు..

- ఆరు నెలల క్రితం లక్సెట్టిపేట్‌లోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారుగా రూ.30 లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లింది.
- పట్టణంలోని ఇస్త్రీ షాపులో ఆరు నెలల క్రితం షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయింది.. రూ.50 వేల వరకు ఆస్తినష్టం వాటిల్లింది.
- గోదావరి రోడ్డులోని ఓ ఇంట్లో షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం కాగా సుమారు రూ.30 వేల వరకు ఆస్తినష్టం వాటిల్లింది.
- ఎనిమిది నెలల క్రితం జెండావెంకటపూర్ గ్రామంలో గడ్డివాము దగ్ధం కాగా సుమారు రూ.50వేల వరకు ఆస్తినష్టం వాటిల్లింది.

అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే మేలు

అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు సమాచారం రాగానే వాహనాలను పంపిస్తున్నాం. కొన్ని ప్రదేశాల్లో దూరం కావడంతో ఆస్తులు కాలిపోతున్నాయి. అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ఏడాదిలో 15 అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నాయి. పూర్తి స్థాయిలో సేవలు అందిస్తున్నాం. సమీపంలో ఫైర్‌స్టేషన్‌లు ఉంటే అగ్ని ప్రమాదాల నష్టం శాతాన్ని తగ్గించవచ్చు.

– దేవేందర్, జిల్లా అగ్నిమాపక అధికారి మంచిర్యాల

పైప్‌లైన్‌కు మరమ్మతులు



మరమ్మతులు చేస్తున్న దృశ్యం

సాక్షి ఎఫెక్ట్..

దండేపల్లి: మండలంలోని నెల్కివెంకటాపూర్ సమీపంలోని పంట పొలం పక్కన మిషన్ భగీరథ నీటి సరఫరాకు సంబంధించిన గ్రిడ్ పైపులైన్‌కు లీకేజీ ఏర్పడి నీరంతా పొలంలో చేరడంపై 'సాగునీరు కాదు.. భగీరథ నీరే' అని ఈ నెల 15న సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు లీకేజీ ఏర్పడిన చోట గురువారం మరమ్మతు పనులు ప్రారంభించారు.

ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టులో తనిఖీలు



సామగ్రి పరిశీలిస్తున్న ఏడీఏ సురేఖ, ఎస్సై

బెల్లంపల్లి: ఖరీఫ్ దగ్గరపడుతుండడంతో వ్యవసాయ అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రభుత్వ నిషేధిత పత్తి విత్తనాలు సరఫరా కాకుండా తనిఖీలు చేపట్టారు. గురువారం బెల్లంపల్లిలోని ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టులకు సరఫరా అయిన సామగ్రిని బెల్లంపల్లి ఏడీఏ ఎల్తూరి సురేఖ పరిశీలించారు. వన్‌టౌన్ పోలీసులతో కలిసి సంయుక్తంగా ట్రాన్స్‌పోర్టులో దిగుమతి చేసుకున్న వస్తువులను నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో వన్‌టౌన్ ఎస్సై విక్టర్, ఏఎస్సై తిరుపతి పాల్గొన్నారు.

రక్తదానానికి ముందుండాలి



రక్తదానం చేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

శ్రీరాంపూర్: ఆపదలోని వారిని ఆదుకోవడం కోసం రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుండాలని జీఎం బి.సంజీవరెడ్డి తెలిపారు. గురువారం ఆర్కే 8 డిస్పెన్సరీలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో శ్రీరాంపూర్ వీటీసీ ఉద్యోగులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి జీఎం సర్టిఫికెట్లు అందించారు. డీజీఎం రాజేంద్రప్రసాద్, డీవైసీఎంవో రమేశ్‌బాబు, వైద్యులు లోక్‌నాథ్‌రెడ్డి, శిక్షకులు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల రక్తదానం

శ్రీరాంపూర్: రెవెన్యూ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నస్పూర్ తహసీల్దార్ కార్యాలయం ఉద్యోగులు రక్తదానం చేశారు. గురువారం సీసీసీలోని ఆఫీసర్స్ క్లబ్‌లో ఈ రక్తదాన శిబిరం నిర్వహించగా అడిషనల్ కలెక్టర్ మదుసూదన్‌నాయక్ ప్రారంభించారు. ఆర్డీవో దాసరి వేణు, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, కమిషనర్ టి.రమేశ్, తహసీల్దార్ జ్యోతి, కౌన్సిలర్లు వంగ తిరుపతి, సుర్మిళ్ల వేణు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే నిరుపేదలకు న్యాయం



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షురాలు సురేఖ

కోటపల్లి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని నియోజకవర్గ పీసీసీ సభ్యులు నూకల రమేశ్ అన్నారు. గురువారం ఆలుగామ గ్రామంలో ఇంటింటా కాంగ్రెస్ పార్టీ పథకాల ను గ్రామస్తులకు వివరించారు. ప్రతి ఒక్కరికీ ఇందిర మ్మ ఇంటితో పాటు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. నిరుద్యోగ భృతితో పాటు గ్యాస్ సిలిండర్ ధర రూ.500లకే అందజేస్తామన్నారు.మండల అధ్యక్షుడు మహేశ్ ప్రసాద్, నాయకులు సంపత్, సుఖేందర్, జనగామ తిరుపతి పాల్గొన్నారు.

ద్వారకలో గడపగడపకూ కాంగ్రెస్..

దండేపల్లి: మండలంలోని ద్వారకలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు సురేఖ హాజరై ప్రజలతో మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని, మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రేంసాగర్‌రావుకు ఓటేసి గెలిపించాలన్నారు. నాయకులు ఉన్నారు.

వీవోఏలను పట్టించుకోని ప్రభుత్వం



బెల్లంపల్లి: ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న వీవోఏలు



పాతమంచిర్యాల: సూపరింటెండెంట్‌కు..

బెల్లంపల్లి: సమ్మె చేస్తున్న వీవోఏలను రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని వీఓఏల సంఘం నాయకులు అన్నారు. గురువారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఆర్డీవో శ్యామలాదేవికి వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ కార్యాలయం చౌరస్తా వద్ద మానవహారం చేశారు.

వీవోఏల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

పాతమంచిర్యాల: ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని సమ్మె చేస్తున్న వీవోఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షులు కుంటాల కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం ఐబీ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ శేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో లక్సెట్టిపేట, జైపూర్, భీమారం, చెన్నూర్, కోటపల్లి మండలాల సభ్యులు శారద, అనిత, లచ్చన్న, లక్ష్మిరాజం, మల్లేష్, కళావతి, సత్యవతి, జ్యోతి, సువర్ణ, భాగ్యలక్ష్మి, వినోద, సత్యవతి, లక్ష్మి, సుజాత, వరలక్ష్మి, రత్న, సుమలత, చంద్రకళ ఉన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీపై అవగాహన

కోటపల్లి: తెలంగాణ ప్రభుత్వం త్వరలో పంపిణీ చేయనున్న రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై రైతులు సిద్ధంగా ఉండాలని గొర్రెల మేకల వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము ఆశోక్ యాదవ్ అన్నారు. గురువారం మల్లంపేట గ్రామంలో యాదవుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. త్వరలో రెండోవిడత గొర్రెల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అక్కల మధుకర్, మండల అధ్యక్షులు గట్టయ్య, సల్పాల పోచన్న, మల్లేశ్, రాజలింగు పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం

మంచిర్యాలటౌన్: మంచిర్యాల పట్టణంలోని అర్చన టెక్స్ చౌరస్తాలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి స్థాపించిన రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. పట్టణంలోని మార్కెట్ ఏరియాకు అతి సమీపంలో ఉన్న అంబలి పంపిణీ కేంద్రం ఉందని, పలు ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, రజనీశ్ జైన్, మోటపలుకుల తిరుపతి, రంగ శ్రీశైలం, ఆకుల సంతోశ్, రాకేశ్ రెన్వా, సాతిని రాజు, రెడ్డిమల్ల అశోక్ పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో పది మందికి ఉద్యోగాలు

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన జాబ్‌మేళాకు 60మంది విద్యార్థులు హాజరయ్యారు. హెచ్‌సీఎల్ టెక్నాలజీ సంస్థ టెక్‌బీ ప్రోగ్రాం కోసం జాబ్‌మేళా 2022–23 ఎంపీసీ, ఎంఈసీ పూర్తి చేసిన విద్యార్థులు హాజరయ్యారు. ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, ఎంఈసీ కోర్సులలో ఓవరాల్ 75శాతం, గణితంలో 60 మార్కులు సాధించిన 10మందిని ఎంపిక చేసినట్లు హెచ్‌సీఎల్ టెక్నాలజీ సంస్థ క్లస్టర్ మేనేజర్ నరేష్ తెలిపారు.

ఐటీఐలో ప్రవేశాలు..

మంచిర్యాలఅర్బన్: ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలో మొదటి దఫా అడ్మిషన్‌ల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని మంచిర్యాల ఐటీఐ ప్రిన్సిపాల్ చందర్ తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, టర్నర్, వెల్డర్, ఎలక్ట్రానిక్ మెకానిక్, మోటార్ మెకానిక్, డీజిల్ మెకానిక్, సివిల్, కోవ(కంప్యూటర్ కోర్సు), డ్రెస్ మేకింగ్, ఫ్యాషన్ డిజైన్ టెక్నాలజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. దరఖాస్తులకు చివరి తేదీ జూన్ 10వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

చెన్నూర్‌రూరల్: మండలంలోని ఎల్లక్కపేట గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటీసీ మోతె తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల దామోదర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చల్ల రాంరెడ్డి, సర్పంచ్ బుర్ర రాకేశ్‌గౌడ్, ఎంపీటీసీ శ్రీనివాస్ ఉన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

తాండూర్: మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏడీఏ సురేఖ, మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ప్రణయ్‌కుమార్ ప్రారంభించారు. పీఏసీఎస్ డైరెక్టర్లు తిరుపతి, రాజేశం, తిరుపతి, సర్పంచ్ రమేష్, మండల వ్యవసాయ అధికారిణి కిరణ్మయి, ఏఈఓలు శంకర్, ధనలక్ష్మి, పుష్పలత, సీఓఈ శ్రీనివాస్ ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

జైపూర్: జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ భూ నిర్వాసిత వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ కమిటీని గురువారం ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షుడిగా రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షుడిగా రాంటెంకి తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా గుండ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా అల్లం శ్రీనివాస్, వేల్పుల మోహన్, కోశాధికారిగా పిడుగు సంతోష్, కార్యదర్శులుగా ముదాం వంశీకృష్ణ, జిట్ట శ్రీహరి, కార్యవర్గ సభ్యులుగా కె.కుమార్, ఎస్. మల్లేష్‌లను ఎన్నుకున్నారు.

కార్మికులందరూ పరీక్షలు చేయించుకోవాలి



జిల్లా పరిషత్ పాఠశాలలో పరీక్షిస్తున్న వైద్యులు

కాసిపేట: మండలంలోని భవన నిర్మాణ కార్మికులందరూ ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని బెల్లంపల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుకన్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని కాసిపేట జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ ఇండియాలో భాగంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, మండలంలో 18, 19 తేదీల్లో రెండు రోజులు నిర్వహించనున్నట్లు తెలిపారు. లేబర్ కార్డులు కలిగి ఉన్న ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని, శిబిరంలో 130 రకాల వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఎస్ఈఎస్ హెల్త్ సర్వీస్ జిల్లా మేనేజర్ రాజు, నేషనల్ అకాడమి కన్‌స్ట్రక్షన్ (నాక్) కోఆర్డినేటర్ ఎం.శంకర్, ఉపసర్పంచ్ సుమన్ ఉన్నారు.

హిందూ సంస్కృతిని రక్షించుకోవాలి

- విద్యారణ్య భారతీ స్వామీజీ



పూజలు నిర్వహిస్తున్న విద్యారణ్య భారతీ స్వామీజీ

మంచిర్యాలఅర్బన్: ప్రస్తుత తరుణంలో హిందు సంస్కృతి, సంప్రదాయాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జగద్గురు శంకరాచార్యుల శ్రీ హంపి విరుపాక్ష విద్యారణ్య మహా సంస్థాన పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి అన్నారు. గురువారం మంచిర్యాల భగవద్గీత అధ్యయన మండలిలో నూతనంగా నిర్మించిన ఆధ్యాత్మిక భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి హైటెక్ యుగంలో విజ్ఞానం పేరిట సెల్‌ఫోన్లు, సామాజిక మాధ్యమాలు ఎంత పెరిగినప్పటికీ ప్రతి ఇంట్లో భగవద్గీత ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యుడు ఎన్. దివాకర్‌రావు, మున్సిపల్ చైర్మన్ పెంటరాజయ్య, భగవద్గీత అధ్యయన మండలి డాక్టర్ కృష్ణారెడ్డి, అధ్యయన మండలి అధ్యక్షుడు ఆగయ్య, ప్రాజెక్ట్ చైర్మన్ మాదంశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రానికి లారీ...

సాక్షి ఎఫెక్ట్..



లారీలో ధాన్యం బస్తాలు నింపుతున్న హమాలీలు

మందమర్రిరూరల్: మండలంలోని సారంగపల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి లారీ రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. సారంగపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి నెల రోజులు కావస్తున్నా రెండు రోజుల క్రితం వరకు ఒక్క లారీ కూడా రాలేదు. 17న సాక్షిలో ధాన్యం.. దైన్యం శీర్షికన ప్రచురితమైన కథనానికి కలెక్టర్ బదావత్ సంతోష్ కేంద్రాన్ని సందర్శించారు. తహసీల్దార్ శ్రీనివాస్‌కు లారీలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గురువారం లారీలలో ధాన్యం బస్తాలు తరలించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

జన్నారం: మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంచిర్యాల ఆర్డీవో వేణు గురువారం పరిశీలించారు. రైతుల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో తూకం వేయడం వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీరు, నీడ సౌకర్యం ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. తేమశాతం పరిశీలించి తూకం వేయాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ కిషన్, ఆర్ఐ భానుచందర్ ఉన్నారు.

వికసించిన మే పుష్పం



జన్నారం: ప్రతీ సంవత్సరం వికసించే మే పుష్పం వికసించింది. జన్నారం మండలం పొనకల్‌కు చెందిన గుర్రం మోహన్‌రెడ్డి నివాసంలో పెంచుతున్న మే మొక్క గురువారం వికసించడంతో స్థానికులు దానిని ఆసక్తిగా తిలకించారు.